మృత్యువుతో
జరిపిన
పోరాటంలో
చివరికి
ఎవరు గెలిచారు?

# మరణయాతన

అవధానుల
సుధాకరరావు
కథ

"అలా చూస్తున్నారేం?" వస్తూనే అడిగింది నా పెళ్లాం అన్నపూర్ణ— అనుమానంగా చూస్తూ.

"ఏం లేదు పూర్ణా..." పొడిగా సమాధానం చెప్పాను. నా మానసిక స్థితి ముఖంలో ప్రతిబింబించకుండా జాగ్రత్తపడుతూ.

"వేడివేడిగా వున్నాయి, ఈ నాలుగిడ్లీలు తినేసెయ్యండి. కాఫీ కూడా మీ ఇష్టప్రకారమే 'డబుల్ స్ట్రాంగ్'గా చేయించి, పట్టుకొచ్చాను.." చెప్పింది 'కేంటీన్' నుండి తను తెచ్చిన టిఫిన్ పొట్లాం విప్పుతూ.


"ఒద్దు. నాకు తినాలని లేదు పూర్ణా...'

"అదేంటి...?" ఆమె మొహమంతా ఆశ్చర్యం పరచుకుంది.

పొగలుగక్కే ఇడ్లీలు—కొబ్బరి చట్నీ, కారప్పొడితో తినాలని, రెండు కప్పుల 'స్ట్రాంగ్' బ్రూ కాఫీ తాగాలని ఉందంటూ తెల్లవారుఝామునించీ ఆమెను పోరాను.

"త్వరగా తినండి. మళ్లీ డాక్టర్లు 'రౌండ్స్'కొచ్చే టైమయ్యింది... అని, తనే తల్లి ప్రేమతో ఓ ముక్క త్రుంచి, నా నోటికందించింది.

"వాళ్లు వచ్చి పోయారు పూర్ణా"! చెప్పాను, చూపుని ఎర్రగా మెరుస్తున్న ఆమె నుదుటి కుంకుమపైన కేంద్రీకరిస్తూ. ఆడవాళ్లకి అసలైన అందం, అలంకారం అదే కదూ! మూడ్రోజుల క్రితం తెలతెలవారుతున్న సమయంలో నా శరీరంలో కుడిభాగం పక్షవాతానికి గురి కావడం— నా కిప్పటికీ నమ్మకం కలగని సత్యం. మా 'ఫామిలీ' డాక్టరూ ఆశ్చర్యపోయాడు— శరీరమంతా



ఆరోగ్యంగా ఉండగా, ఈ వైపరీత్యమేమిటాని. కారణాలంతు బట్టలేదు. అందుకే, కొన్ని 'టెస్టు'ల కోసం నన్ను 'నిమ్స్'కి 'రిఫర్' చేశాడు.

ఆ ప్రకారమే నేను 'నిమ్స్'లో రెండు, మూడు రోజుల కోసమని అడ్మిట్ అయ్యాను. అక్కడ డాక్టర్లు నా శరీరాన్ని సమగ్రంగా మెషీన్ల సహాయంతో పరీక్షించి ఆ

రిజల్ట్, ఇదిగో—ఇందాకే, ఆమె కేంటిన్‌కి బయటికి వెళ్లినప్పుడు— నేరుగా నాకే చెప్పారు. అంతలో— ఇంటి దగ్గర్నుంచి మా పెద్దాడు కూడా వచ్చేసాడు— "ఏంటమ్మా...?" అంటూ.

"నేను నాన్నగార్కి టిఫిన్ తెద్దామని బయటకు వెళ్లిన టైంలో— డాక్టరుగారు వచ్చి, వెళ్లార్ట్రా..." అని కొడుక్కి విషయం చెప్పింది.

"ఏమన్నారు నాన్నా...?" వెంటనే నన్నడిగేడు మా వాడు. "అర్జెంటై నాలుగ్గంటల్లో ఆపరేషన్' జరగాలట." ఎటో చూస్తూ చెప్పాను.

వాళ్లిద్దరి మొహాల్లోను ఆందోళన.

'ఎందుకట? అసలు జబ్బేమిటో చెప్పలేదా నాన్నా..?'

మా అబ్బాయి గొంతులో పలికిన బాధ నన్ను కదిలిస్తోంది.

"బ్రెయిన్ ట్యూమర్" నా సమాధానానికి— వాళ్ల ముఖాలు విషాదంతో వలుపెక్కడం నేను చూడలేకపోతున్నాను. అన్నపూర్ణ కళ్లలో వలయాలు తిరుగుతున్న కన్నీటి సుడులు నా గుండెల్ని పిండేస్తున్నాయి.

"ఏం డిసైడ్ చేసారు?" అంటూ డాక్టర్ల బృందం మళ్లీ మా గదిలోకొచ్చింది.

"సార్! ఆపరేషన్ వల్ల ప్రాణాపాయం...." మా వాడు భయం, భయంగా తన సందేహాన్ని వ్యక్తం చేసాడు.

"గ్యారంటీగా ఉంటుంది! ఇది హై రిస్క్ ఆపరేషన్.. మోరోవర్.. ఆయన ఏజ్ కూడా తక్కువేం కాదు. ఆపరేషన్ మధ్యలోనే ప్రాణం పోవచ్చు కూడా! సర్వైవల్ ఛాన్స్ ఈజ్ జీరో పర్సెంట్ అని ముందే స్పష్టం చేస్తున్నాం.

అయితే, ఇవన్నీ పాజిబిలిటీసేగాని— ఖచ్చితంగా జరుగుతుందని చెప్పి మిమ్మల్ని బెదరగొట్టడం కాదు. బిఫోర్ ఆపరేషన్— రిస్క్ ఫాక్టర్స్ అన్నీ మీకు చెప్పడం మా విధి.." వాళ్ల మాటలన్నీ వింటూ— అన్నపూర్ణ ముఖానికి కొంగడ్డం పెట్టుకుని వెక్కివెక్కి ఏడ్చింది.

మా అబ్బాయి కోపం తెచ్చుకుంటూ— "ఇలాంటి గుండెలు పగిలే విషయాల్ని నేరుగా 'పేషెంటు'కే చెప్పడం మాత్రం ఏమీ బాగోలేదు సార్!" అన్నాడు.

న్యూరో చీఫ్ ప్రశాంతంగా జవాబిచ్చాడు— "చూడు బాబూ! ఇది ఆయన సొంత జీవితానికి సంబంధించిన సమస్య. ఆపరేషన్ చేయించుకోబోయేది కూడా ఆయనే! ఇందులో ఉన్న కష్టనష్టాల్ని ఆయన మాత్రమే స్వయంగా అనుభవిస్తాడు.

మొదట షాకింగ్‌గా ఉండొచ్చు. చెప్పలేనంత బాధకి గురి కావచ్చు. కాని, ఆ తరువాత తేరుకుని— వాస్తవంతో రాజీపడి, కర్తవ్యం గురించి ఆలోచిస్తారు...

డాక్టర్‌గారు చెప్పింది చాలా కరక్ట్. ఏ పేషెంట్‌కైనా తన వ్యాధి గురించి ఖచ్చితంగా తెలిసి ఉండాలి. అబద్ధాలతో లేనిపోని ఆశలతో అతడ్ని ఆపరేషన్ థియేటర్‌కి పంపితే— అక్కడ జరగరానిది జరిగితే...? బతుకు దీపం ఆరిపోతే..? అందుకే— కఠోర నిజమైనాసరే, దాపరికం లేకుండా చెప్పాల్సిందే.

డాక్టర్లు వెళ్లే ముందు మళ్లీ చెప్పారు—

“ఆపరేషన్ రేపు జరిగేలా ప్లాన్ చేస్తున్నాం. నాలుగు బాటిల్స్ బ్లడ్ పదిహేను వేల రూపాయలు డిపాజిట్ చేయడం ఈ రెండు ఏర్పాట్లు మీరు చూసుకోండి. మిగతాదంతా మాది బాధ్యత..”

“అలాగే డాక్టర్! తప్పకుండా చేస్తాం. అంతా మీదే భారం...” చేతులు పట్టుకుని బ్రతిమాలాడు మా అబ్బాయి. కళ్లనీళ్లని దాచుకోడానికి వాడెంత ప్రయత్నిస్తున్నాడో.

“మా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తాం. కాని, మేం దేవుళ్లం కాదని గుర్తుపెట్టుకోండి...”

* * *

పూర్తిగా తెల్లారకముందే, వార్డ్‌బోయ్ వచ్చి నన్ను నిద్రలేపేసాడు.

‘నర్సు’ గబగబా వచ్చి బి.పి. చెక్ చేసి, కేస్‌షీట్ మీద రికార్డు చేసి వెళ్లింది. ఆ తరువాత బక్కపల్చగా, నల్లగా ఉండే ఇంకో నర్సొచ్చి ఎర్రరంగులో వున్న రెండు ఇంజక్షన్లని నా రెండు జబ్బలకీ గుచ్చి వెళ్లింది. మరి కాస్సేపటికి బార్బర్ వచ్చి నా తలని నున్నగా గుండు గొరిగి పోయాడు.

ఖైదీని ఉరితీసేముందు కూడా ఇలాగే ఫార్మాలిటీస్ ఉంటాయి.


ఒక కుర్ర డాక్టరొచ్చి నా గుండెని పరీక్షించి వెళ్తే, ఆపైన మరో హౌస్ సర్జన్ ఏదో పరికరంతో నా కళ్లని పది నిముషాలసేపు చెక్ చేసి, నాతో చెప్పాడు— “శాస్త్రిగారూ! ‘యూ ఆర్ ఆల్‌రైట్’... ధైర్యంగా ఆపరేషన్ చేయించుకోండి. మీరు పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారు...’

సరిగ్గా ఎనిమిది గంటలకు నన్ను ‘స్ట్రెచర్’ మీదికెక్కించారు. వరుసగా నిలబడి వున్న నా వాళ్లందర్నీ ఒక్కసారి కళ్లారా చూసుకున్నాను.

ఈ మమకారాలు, అనుబంధాలు ఎందుకు పెట్టాడో మనిషికి దేవుడు!

స్ట్రెచర్ ముందుకి పోతుంటే అన్నపూర్ణ నా చేతిలో చేయి వేసింది. కొడుకు

## డిస్కౌంట్



“తువ్వాలు ఉతికితే కర్చీఫ్‌లా అయిపోయింది” కోపంగా అడిగాడు ఆనందం

“50 శాతం డిస్కౌంట్ ఇచ్చాం కదా సార్.. అందుకే” చెప్పాడు షాపువాడు.

– బి.మల్లికార్జునరావు
(పెద్దాపురం)

కోడలు ఆమెని ఓదార్పుగా దగ్గరకు తీసుకు న్నారు.

ఆపరేషన్ థియేటర్ తలుపులు మూసు కున్నాయి.

రామశాస్త్రిగారూ! ఇంతకు ముందెప్పుడై నా మీరు ఆపరేషన్ చేయించుకున్నారా?ఎన స్థీషియన్ అడగేదు నన్ను, తన పని ప్రారంభిస్తూ.

"నాది చాలా ఆరోగ్యవంతమైన శరీరం, డాక్టర్‌గారూ! ఎంతో ఖచ్చితంగా క్రమశిక్ష ణతో జీవితం సాగించాను. అలవాట్ల విషయ ంలోనూ బహు జాగ్రత్తగా ఉండేవాణ్ణి. అలాంటిది, నా కిప్పుడీ జబ్బు! అంతా ఖర్మ..." మెల్లి మెల్లిగా మత్తు ఆవరించుకుం టోంది. శరీరం మొద్దు బారటం తెలుస్తోం ది. క్రమంగా తెలివి తప్పింది.

బాధలూ, భయాల కలితమైన స్థితి అది. ఆరుగురు డాక్టర్లు, ఆరుగంటలసేపు— నా తలని రెండుగా కోసి— మెదడులో పెరిగిన 'కణితి'ని తొలగించే పనిలో తలము నకలయ్యారు.

నాకు ఆ సాయంత్రం మెలకువ వచ్చిం ది. విపరీతమైన నొప్పులు. భరించశక్యంగాని బాధ. ముఖ్యంగా శిరోభాగంలో 'పెయిన్స్'కి ప్రాణం పోతుందనిపిస్తోంది. మూలుగుతు న్నాను.

ముక్కుకి ఆక్సిజన్ గొట్టం, చేతికి సెలైన్ మరో చేతికి రక్తం ఎక్కుతోంది. హార్ట్ బీటింగ్‌ని గ్రాఫ్ రూపంలో చూపిస్తూ

ఏదో ఏ మాత్రం కదల్చడానికి వీల్లేని పరిస్థితి. ఆ మధ్య రాత్రికి కళ్లు తెరిచాను. మా వాళ్లందరి మొహాల్లోనూ బోల్డంత సంతోషం ఉత్సాహం. అన్నపూర్ణ తన మెళ్లోని మాంగల్యాన్ని కళ్లకద్దుకుంది.

దేవుడు చల్లగా చూడబట్టి— ఆపరేషన్ సక్సెస్‌ఫుల్‌గా జరిగి, బ్రతికి బట్టకట్టేను.

వారం రోజులు నన్నందరూ కంటికి రెప్పలా చూసుకుని, వేయి కళ్లతో కాపాడు కున్నారు.

నా రికవరీ అద్భుతం , అసాధారణం అని మెచ్చుకున్నారు డాక్టర్లు. అంతకు ముందు నెలరోజులు ఉండాలని చెప్పినవాళ్లు, ఇప్పుడు ఇరవై రోజులకే డిశ్చార్జి చేశారు.

"డాక్టర్‌గారూ! ఇంకేం పర్లేదంటారా?' ' అన్నపూర్ణ కెందుకో ఇంకా సందేహం!

"మీరు నిశ్చింతగా వెళ్లండమ్మా! రామ శాస్త్రి గారిని మనమిప్పుడు— 'మృత్యుంజ యుడు' అని పిలవొచ్చు. ఎంత లేదన్నా హాయిగా పదేళ్లు బ్రతికేస్తాడాయన..." అం టూ తానే సృష్టికర్తయినట్లు, నా ఆయుష్షు గురించి భరోసాగా చెప్పాడు.

'థెరపీ'కి రోజు విడిచి రోజు, 'రివ్యూ'కి గాను నెల తర్వాత రమ్మని 'డిస్చార్జి రికార్డు'లో రాసి— నన్ను ఇంటికి పంపించేరు .

ఇంటిముందు అంబులెన్స్ ఆగింది. ఆ పరిసరాల్ని చూడగానే నాకు ప్రాణం లేచొచ్చింది.

పూల మొక్కలు..

పెంపుడు కుక్క టామీ..

మనవలు, మనవరాళ్లు..

ఒళ్లు పులకరించింది. కళ్లలో నీళ్లు చిప్పిల్లాయి.

నిజంగా నాకిది పునర్జన్మే. ఆపరేషన్

జరిగిపోయిందిగా! ఇక భయం లేదు. ఏం పర్వాలేదు. త్వరగానే కోలుకుని, మళ్లీ మామూలు మనిషినైపోతాను. నెమ్మదిగా ఈ కుడిభాగం కూడా స్వాధీనంలోకొస్తుంది.

కాని, అలా జరగలేదు. నా దురదృష్టం నన్ను అంతట్లో విడిచి పెట్టలేదు.

విధి మరోసారి క్రూరంగా—తన కబంధ హస్తాలతో, గాయపడ్డ పావురంలా ఉన్న నా జీవితాన్ని— కర్కశపు హింసకి గురిచేసింది.

మళ్లీ పెరాల్సిస్ స్ట్రోక్ రావడం, తీవ్రమైన రక్తపు వాంతులతో స్పృహతప్పి వున్న నన్ను హుటాహుటిన 'నిమ్స్'కి తరలించేరు

మళ్లీ పరీక్షలన్నీ జరిపిన డాక్టర్లు— వాలిక్కరుచుకోవడం, తలపట్టుకోవడం నేను స్వయంగా కళ్లతో చూసిన సత్యం.

"మేం చెప్పేదాకా ఆయనకి మంచినీళ్లు కూడా ఇవ్వొద్దు..." అని ఆదేశించేరు.

"డాక్టర్! నాకేమయింది?" నా ప్రశ్నకి ఎవరూ సమాధానం చెప్పడం లేదు. జాలిగా నాకేసి చూసి,సానుభూతిగా భుజం తట్టి, వెళ్లిపోతున్నారు. ఆ మరునాటిరోజు ఉదయం— మునుపట్లాగే మళ్లీ నన్ను 'ఆపరేషన్'కి సిద్ధం చేస్తుంటే— నేను వద్దు, వద్దని మొరాయించినా ఎవ్వరూ వినిపించుకో లేదు.

మొదటిసారి చేసిన ఆపరేషన్‌లో ఏం పొరపాటు జరిగిందో— ఈ వారం రోజుల వ్యవధికే నా తలలో ట్యూమర్ మళ్లీ విపరీతమైన వేగంతో పెరిగి, మెదడులో సగభాగాన్ని ఆక్రమించిందంట.

ఇది డాక్టర్ల అసమర్థతా? నిర్లక్ష్యమా?' డిస్చార్జి చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, అప్పుడు చూపిన ఏమరుపాటు వల్లా— ఇప్పుడీ దుష్పరిణామం తలెత్తింది.

దేవుడా! నాకెందుకీ శిక్ష? తెలిసి, తెలిసి నేనెవ్వరికీ అపకారం చెయ్యలేదే! నలుగురికీ నా చేతనయినంత సాయపడ్డాను. వాళ్లకి

## ఆత్మవిశ్వాసం

*నా 'విజయాల'తో పాటే... నేనెంతగానో మారిపోతానని చాలా మంది ఊహించారంటోంది మాధురీ దీక్షిత్ అయితే అలా అనుకున్న వాళ్లంతా పప్పులో కాలేసారు! నా 'విజయాల' వల్ల నాకెంతో 'ఆత్మవిశ్వాసం' పెరిగిందే తప్ప... 'మరేమీ' కాలేదని మాధురీ దీక్షిత్ అంటోంది! ఆ ఆత్మవిశ్వాసంతో నా గురించి ఎవరైనా చెడుగా మాట్లాడినా... నేను దానిని పట్టించుకోవడం మానేసానని కూడా మాధురి అంటోంది! కంగ్రాట్స్ మాధురీజీ!!*

*— జూపిటర్*



ంచి జరిగితే మనసారా సంతోషించాను.

నువ్వు నాకు సంపద నివ్వకపోయినా, ారోగ్యమనే ఐశ్వర్యాన్ని సమృద్ధిగా ప్రసాదిం వని తృప్తి పడ్డాను. ఇప్పుడీ ముసలితనంలో ంకాని జబ్బులతో నన్నెందుకు స్వామీ ాపిస్తూ, యాతన పెడుతున్నావు...?

నాకు రెండోసారి ఏ ప్రయోజనాన్ని ించి, ఆపరేషన్ చేసారో అది నెరవేరకపో —నా పరిస్థితి మరింతఅధ్వాన్నమయింది.

మీరు నమ్ముతారో, లేదోగానీ— అరవై వయసులో కూడా ఆరుమైళ్ల దూరాన్ని లీలగా నడవగల్గిన మనిషిని కాస్తా— ఈ ాయదారి ఆపరేషన్ పుణ్యమాని ఒంట్లో ాలన్ని చచ్చుబడి— ఎందుకూ పనికిరాని నిషి నయ్యాను. కాలూ, చేయి కదపలేను మంచంలోంచి లేచి, కూర్చోవాలంటే ఒక్కరైదుగురు మనుషుల సహాయం అవస ుయ్యేది.

డాక్టర్లకీ నా కేసు చెయ్యి దాటిందని ిసినట్లుంది— హడావిడిగా వారం రోజుల 'డిస్చార్జి' చేసి, చేతులు దులుపుకున్నారు. ళ్లీ రావద్దని కూడా చెప్పేరు.

మా వాడైతే వాళ్లతో పెద్ద యుద్ధమే ాడు. ఒకటికి రెండుసార్లు ఆపరేషన్ ి, విక్షేపంలాంటి మనిషిని పాడుచేశారని నాతిట్లు తిట్టాడు డాక్టర్లని. వాళ్ల పొరపా ు ఉంది కాబట్టే— తిరిగి ఏమీ అనలేదు.

ఇహ అప్పట్నుంచీ నా పాట్లు చూడాలి. పరేషన్ తాలూకు సైడ్ ఎఫెక్ట్స్ ఒక్కొక్కటి ముట పడసాగాయి. రోజుకో రకమైన ంప్లికేషన్ ఎదురవుతూ, శరీరంలో ఒ ్క అవయవం నిరుపయోగమవుతూ, క్షణక్షణం నరకం అనుభవించసాగేను.

అన్నీ మంచంలోనే జరిగిపోతున్నాయి. పాపం.. అన్నపూర్ణ బాధే తప్ప, అసహ్యం అన్నది లేకుండా, అన్ని సేవలూ చేస్తోంది నాకు. కంటికి నిద్రన్నది లేకుండా పోయిం దామెకి. విశ్రాంతి కూడా ఎప్పుడో దూరమయింది.

నన్నుచూసి పోవడానికి వచ్చే జనంతో ఇల్లు తిరునాళ్లలా అయిపోయింది. అందరూ ఒకటే మాట.

ఆపరేషన్ వల్లే మనిషి సాంతం దెబ్బతిన్నాడు. చేయించడం వల్ల పీసమెత్తు ప్రయోజనం కూడా లేనప్పుడు కనీసం రెండోసారన్నా చేయించకుంటే బాగుండేది... అని వ్యాఖ్యానించారు.

నిజమే. నా వ్యాధిపట్ల సరైన అవగాహన లేకుండానే— వాళ్ల ఇష్టమొచ్చినట్లు చేసి, కోతిపుండుని కెలికి, బ్రస్మరాక్షసిని చేశారు.

డాక్టర్లపైన చెప్పలేనంత కోపంతో, వాళ్లని శాపనార్థాలు పెట్టాలనిపిస్తోంది నాకు.

నేను వద్దంటున్నా వినిపించుకోకుండా, నా కష్టార్జితంలో దెబ్బైవేలకి పైగా దొబ్బేసి— నానా హింసలకి గురిచేస్తూ నా ఆయుష్షు హరించి, జీవిత కాలాన్ని కత్తిరించిన ప్రబుద్ధులు. వాళ్లకెవరిచ్చారా హక్కు...?

నా కంటి చూపు పూర్తిగా పోయింది. ఘనాహారం ఏదీ లోపలికి పోవడం లేదు.

రోజంతా ఏదో మత్తులో ఉండిపోతున్నాను. అసలు నేనీ లోకంలో జీవించి ఉన్న భావనే కలగడం లేదు నాకు.

"డాక్టర్! ఆయన పరిస్థితి...?" మధ్యలో

లీలగా వినిపించింది అన్నపూర్ణ గొంతు.

రెండ్రోజుల నుంచి నిర్విరామంగా ఎక్కిళ్లొస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా నురగ కూడా బయటికొస్తోంది నా నోట్లోంచి.

'సారీ అమ్మా! క్రమంగా ఆయన 'కోమా'లోకి వెళ్లిపోతున్నారు. ఇక మనమేం చేసినా ఫలితముండదు.

బాధపడకండమ్మా! మీరు చేయగలిగిందంతా చేశారు.

అందరికీ కబురు పెట్టడం మంచిది... మా ఫామిలీ డాక్టర్ చెబుతున్నాడు.

సమయం సమీపించింది. మృత్యువు మీద పడుతోంది. నా కోసం బోల్డంత డబ్బు తగలేసి, తప్పు చేస్తారా పిల్లలూ! నేను దక్కకపోగా, మీరు అప్పుల పాలయ్యారు... అని ఆ స్థితిలో కూడా నా మనసు వేదన చెందుతోంది. అవును మరి. సంసారం ఏర్పడినప్పట్నుంచీ— నాకంటూ ఏం ఖర్చు పెట్టుకున్నాను గనుక...?

అంత జాగ్రత్తగా ఉన్నా ఏం లాభం? ఇంకా ఇద్దరు అమ్మాయిలున్నారు పెళ్లికి. చిన్న కొడుక్కి ఉద్యోగం దొరకలేదు.

అసంపూర్తి బాధ్యతలతో, నా కుటుంబాన్ని అర్ధాంతరంగా వదిలేసి పోతున్నందుకు— లోలోపల ఎంత ఆవేదనగా వుందో!

మాటలేదు. చూపులేదు. ఎవరికీ ఏమీ చెప్పలేని స్థితి. ఆరాటంతో కొట్టుకుంటోంది నా గుండె.

ఒరేయ్ రాముడూ! ఒక్కమాట వ ట్లాడా! కళ్లు తెరిచి చూడరా... అంటు ఒకటే ఏడుస్తోంది, 85 ఏళ్ల నా కన్నత దేవుడామెకి ఈ వయసులో కడుపుకో మిగిల్చుతున్నాడు.

నా అన్నలు, మేనమామలు.. ఇం బోల్డంత మంది దగ్గర బంధువులు...నాక టే వయసులో ఎంతో పెద్దవారు... నన పిలుస్తూ బావురుమని ఏడుస్తూ... రోదనతో పరిసరాలు ప్రతిధ్వనిస్తున్నాయి.

'నాన్నా... నాన్నా' పిల్లలు పాదాలమీ పడి ఏడుస్తున్నారు— చిన్న పిల్లల్లా. ఉన్నంలో వాళ్లని ఏ కష్టం తెలీకుండా, నా రెక్క చాటున దాచుకుని, జాగ్రత్తగా సంరక్షించు కున్నాను ఇంత కాలం.

శరీరాన్ని వదల్లేక, మమతానుబంధా తెంచుకుని బయటపడలేక— జీవుడు గిం కుంటున్నాడు. "నాది, నా వాళ్లు" అనే ఆ 'పాశం' ప్రాణం ఉన్నంత వరకు తప్పద మనిషికి.

జన్మ కడతేరే క్షణాలు దగ్గరపడ్డాయి.

పంజరంలోంచి చిలకెగిరిపోయే సమయ మాసన్నమయిందని మా వాళ్లకీ తెలిసినట్లు ది—నన్ను మంచంమీంచి క్రిందకుదించేరు

'తులసితీర్థం పొయ్యండి' ఎవరో అంటున్నారు.

ఒక్కసారిగా పెద్దగా దగ్గుతెరొచ్చి నను ఉక్కిరిబిక్కిరి చేసింది......

